# అంగన్‌వాడీ పోస్టుల భర్తీకు దరఖాస్తుల ఆహ్వానం

**-ప్రాజెక్టు పరిధిలో రెండు వర్కర్, 10 హెల్పర్ పోస్టులు ఖాళీ**
**-ఐసీడీఎస్ ఉరవకొండ ప్రాజెక్టు సీడీపీవో డా॥బి.ఎన్.శ్రీదేవి**

ఉరవకొండ, డిసెంబరు 23 ప్రభాతవార్త



ఐసీడీఎస్ ఉరవకొండ ప్రాజెక్టు సీడీపీవో డా॥బి.ఎన్.శ్రీదేవి

సమగ్ర శిశు అభివృద్ధి సేవల పథకం ఉరవకొండ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న రెండు వర్కర్, 10 హెల్పర్ పోస్టుల భర్తీకు నోటిఫికేషన్ జారీ అయిందని అర్హత కల్గినవారు ఈనెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రాజెక్టు సీడీపీవో డా॥బి.ఎన్.శ్రీదేవి తెలిపారు. మంగళవారం ఆమె వివరాలను వెల్లడించారు. ప్రాజెక్టులోని ఉరవ కొండమండలం రాచేపల్లిలో వర్కర్ (బీసీ-ఏ), విడపనకల్లు మండలం వేల్పుమడుగు వర్కర్ పోస్టును (ఓసీ) రిజర్వు చేశారన్నారు. 10 హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉండగా ఉరవకొండ మండలం ఆమిద్యాల-3 (ఓసీ), విడపనకల్లు మండలం హావళిగి-6 (ఓసీ), వేల్పుమడుగు-3 (ఎస్సీ గ్రూప్-3), డోనేకల్లు-3 (ఓసీ), బెలుగుప్ప మండలం వెంకటాద్రిపల్లి (ఓసీ), నరసాపురం-1 (బీసీ-ఏ), వ జ్రకరూరు మండలం కడమలకుంట-2 (ఓసీ), వెంకటాంపల్లి తండా -2 (ఎస్టీ) ఉరవకొండ-12 (ఓసీ), ఉరవకొండ-1 (ఈడబ్ల్యూఎస్) పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆసక్తిగల మహిళా అభ్యర్థులు కులం, నివాసం, 10వ తరగతి మార్కుల జాబితా పత్రం, ఆధార్ కార్డు, వికలాంగులైతే వికలత్వ ధ్రువీకరణ సర్టిఫికేట్ జతచేసి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. జిరాక్స్ కాపీలపై గెజిటెడ్ అధికారి ధ్రువీకరించబడి ఉండాలని సీడీపీవో వివరించారు.

# జిల్లా అధ్యక్షునిగా ఎంఎస్.రాజు ఎంపిక పట్ల హర్షం

అగళి, డిసెంబర్ 23 ప్రభాతవార్త

మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజును జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా అధిష్టానం ఎంపిక చేయడం పట్ల సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్వి.చలపతి, ఎంపిపి రేణుకా కామరాజు, సర్పంచు నరసింహమూర్తి, డీలర్ల రాజన్న, బసవరాజు, శిగనాగప్ప, పవన్, గ్యాస్ కరియన్న, ఏటిఎం కరియన్న, ప్రకాష్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీకష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీ అభివృద్ధి కోసం శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించిన ఎంఎస్.రాజుకు జిల్లా అధ్యక్ష పదవి వరించడం సముచితంగా ఉందన్నారు. పార్టీ పురోగాభివృద్ధి కోసం పోరాడిన ఎంఎస్.రాజుపై వైఎస్ఆర్ పార్టీ ప్రభుత్వం పదుల సంఖ్యలో కేసులను నమోదు చేసిందని, అలాంటి నాయకుని కష్టాన్ని గుర్తించి అధ్యక్ష పదవిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్ సహకారంతో పదవి అందిందని అందుకు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి సహకారం సంపూర్ణంగా ఉందన్నారు. అతని కష్టాన్ని గుర్తించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా, టిటిడి మెంబర్‌గా ఇప్పుడు శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమించడం హర్షించ దగ్గ విషయమన్నారు. ఎలాగూ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. పార్టీ కోసం కష్ట పడిన వారి ముందుకు పదవులు మోకరిల్లుతాయి అనడానికి నిదర్శనం ఎంఎస్.రాజు అని నాయకులు అన్నారు.

# నేడు ఎన్ఎస్‌గేట్ పిహెచ్‌సిలో ప్రభుత్వ ఉద్యోగుల తాలూకా సంఘం ఎన్నిక

చెన్నేకొత్తపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త

చెన్నేకొత్తపల్లి మండలపరిధిలోని ఎన్ఎస్‌గేట్‌లోగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి.హెచ్.సి)లో 24వ తేదీ బుధవారం మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తాలూకా అధ్యక్ష కార్యదర్శిల ఎన్నిక నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి నోటిఫికేషన్ విడుదల చేశారు. చెన్నేకొత్తపల్లి మండలం, రామగిరి మండలం, కనగానపల్లి మండలాల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికలలో పాల్గొనవచ్చు అన్నారు. గెజిటెడ్ క్యాడర్ నుంచి ఆఫీస్ సబార్డినేట్ ఉద్యోగులందరూ పాల్గొనవచ్చునన్నారు. ఎన్నికల అధికారిగా మురళి, అసిస్టెంట్ అధికారిగా భాస్కర్ రెడ్డి, ఎన్నికల అబ్జర్వర్‌గా ఓబులేసు వ్యవరిస్తారు. శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడు భాస్కరరెడ్డి ఆదేశాలు ప్రకారం పైన పేర్కొన్నవారి ఆధ్వర్యంలో తాలూకా సంఘం ఎన్నికలు జరుగుతాయన్నారు. అర్హులైన ప్రతి ఉద్యోగులు ఈ ఎన్నికల్లో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సంపన్నులు పేదల అభివృద్ధికి పాటుపడాలి

**మార్గదర్శి బంగారు కుటుంబం కార్యక్రమం ద్వారా 12 కుటుంబాలకు ఆర్థికంగా చేయూత**



బంగారు కుటుంబం లబ్ధిదారులతో టిడిపి సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు

వజ్రకరూరు డిసెంబర్ 23 ప్రభాతవార్త

సంపన్నులు సమాజంలోని పేదవారి అభివృద్ధికి పాటుపడాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు తెలిపారు. పి4 పాలసీ (మార్గదర్శి బంగారు కుటుంబం) కార్యక్రమం కింద మండలంలోని చాయపురం గ్రామానికి చెందిన 12 కుటుంబాలకు, కుటుంబానికి 40 వేల రూపాయలు చొప్పున సుజలాన్ కంపెనీ ప్రతినిధులు అందించిన చెక్కులను ఆయన వారికి అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగా పి4 పాలసీ కార్యక్రమం (మార్గదర్శి బంగారు కుటుంబం) ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సంపదలో పై వరుసలో ఉన్న కుటుంబాలకు చెందినవారు సమాజంలో అట్టడుగు స్థాయిలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం జరుగుతుందన్నారు. వజ్రకరూరు మండలంలోని ఛాయాపురం గ్రామం వద్ద హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ వెడల్పు లైనింగ్ పనులను పరిశీలించడానికి మే 9న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచ్చేయడం జరిగిందన్నారు. కాలువ అభివృద్ధి పనుల పరిశీలన అనంతరం గ్రామంలో నిర్వహించిన ప్రజా వేదికలో ఆయన మాట్లాడుతూ గ్రామంలోని పేదవారిని గుర్తించి వారిని దత్తత తీసుకోవాలని సూచించడం జరిగిందన్నారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవ చూపి సీఎం ఆదేశాల మేరకు 41 కుటుంబాలకు పైగా బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందన్నారు. మొదటి విడత కింద 12 కుటుంబాలకు సుజలాన్ కంపెనీ వారు అండగా నిలవడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ తమ తోటి వారి అభివృద్ధికి పాటుపడాలన్నారు కార్యక్రమంలో ఛాయాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మనోహర్, రంగారావు, రంగనాయకులు, నారాయణస్వామి, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల జనబాట కార్యక్రమం

బత్తలపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త

మండలంలోని సంజీవపురం గ్రామంలో మంగళవారం విద్యుత్ అధికారులు జనబాట కార్యక్రమాన్ని. నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీసత్యసాయి జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ సంపత్కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ శివరాం. బత్తలపల్లి అసిస్టెంట్ ఇంజనీర్ శివయ్య తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించారు. అనంతరం గ్రామంలో రచ్చకట్ట వద్దకు చేరుకుని ప్రజలతో సమావేశమయ్యారు. విద్యుత్ సమస్యలు ఏదైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారు కోరారు. అయితే విద్యుత్ వైర్లు కిందకు ఉన్నాయని వాటిని సరిచేయాలని కోరారు. సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది. ప్రజలు పాల్గొన్నారు.

# అమరాపురం పిహెచ్‌సికి ఆపద్బాంధవుడు రాజు

**ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీలకు ప్రత్యేక కృతజ్ఞతలు**

అమరాపురం డిసెంబర్ 23 ప్రభాతవార్త

అమరాపురం మండల ప్రజలకు ప్రభుత్వం ఆపద్బాంధవుడైన 108 వాహనాన్ని కేటాయించడంతో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, అమరాపురం జడ్పిటిసి పి ఆర్ నరసింహమూర్తి, ఎస్సీ సెల్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు చెన్నప్ప తదితరులు మాట్లాడుతూ కర్ణాటక సరిహద్దులో ఉన్న అమరాపురం మండలానికి ప్రభుత్వం 108 వాహనాన్ని కేటాయించడం ఈ ప్రాంత ప్రజలకు అత్యవసర వేళల్లో ఎంతో ఉపయోగకరమని వారు పేర్కొన్నారు. ప్రమాదాల సంభవించినప్పుడు 108 వాహనం లేక మడకశిర హిందూపురం తదితర ప్రాంతాలకు స్థానిక వైద్యాధికారులు అత్యవసర చికిత్స నిమిత్తం వెళ్లాలని సూచించినప్పుడు అందుబాటులో 108 వాహనం లేనికారణంగా ఎంతోమంది ప్రాణాలు గాలిలో కలిసినట్లు వారు పేర్కొన్నారు. మండల ప్రజల తరఫున ఎమ్మెల్యేకు మాజీ ఎమ్మెల్సీకి మరియు జిల్లా అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినట్లు వారు పేర్కొన్నారు.

# బుల్లసముద్రం మారెమ్మ జాతర మహోత్సవంలో పాల్గొన్న తేదేపా నాయకులు

మడకశిర డిసెంబర్ 23 ప్రభాతవార్త:



మారమ్మ దేవతకు ప్రత్యేక పూజలు చేయిస్తున్న తేదేపా నాయకులు

మండల పరిధి లోని బుళ్ళసముద్రం గ్రామం లో మంగళ వారం తేదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర కుంచిటి వక్కలిగా చైర్మన్ లక్ష్మీ నారాయణ మరియు మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్ప లు పాల్గొని శ్రీ మారమ్మ కు ప్రత్యేక పూజలు చేయించారు. శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మండలం బుల్ల సముద్రం గ్రామ పంచాయితీ పరిధిలోని గ్రామాల్లో మారెమ్మ జాతరను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి రాష్ట్ర కుంచిటి వక్కలిగ చైర్మన్ లక్ష్మీనారాయణ మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్ప లు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు రవికుమార్ మండల పట్టణ కన్వీనర్‌లు క్లస్టర్ బూత్ యూనిట్ కన్వీనర్లు కో కన్వీనర్ లు మండల స్థాయి జిల్లా స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా జిల్లా అధ్యక్షుడి స్వాగత కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**తెదేపా మండల ఉపాధ్యక్షుడు భోజరాజు**

గుడిబండ డిసెంబర్ 23 ప్రభాతవార్త



మండల ఉపాధ్యక్షుడు భోజరాజు

ఇటీవల నూతనంగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన మడకశిర ఎంఎల్ఏ, టిటిడి బోర్డు మెంబర్ ఎంఎస్ రాజు కు నేడు మడకశిర పట్టణంలో జరిగే స్వాగత కార్యక్రమానికి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొనాలనిమండల తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షుడు మాజీ ఎంపిటిసి భోజరాజు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేసిన ఎంఎల్ఏ ఎంఎస్ ఎమ్మెస్ రాజుకు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్ష పదవి రావడం చాలా సంతోషకరమని ఈ సందర్భంగా ఆయనకు మడకశిర పట్టణంలో స్వాగత కార్యక్రమం ఏర్పాటు చేశారని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి లు హాజరవుతారని కావున మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# బోయలపల్లి కేంద్రంగా... కొత్త పంచాయతీ ఏర్పాటు చేయండి

**-గొల్లపల్లి, బోయలపల్లి, బిఎన్ తండా, బత్తలపల్లి వాసులు ఎంపిడిఒకు వినతి**

గోరంట్ల, డిసెంబర్ 23 ప్రభాతవార్త




ఎంపిడిఒకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మండలంలోని వడిగేపల్లి పంచాయతీ పరిధిలోని మా గ్రామాలు పంచాయతీ కేంద్రానికి వెళ్లాలంటే దాదాపు పది కిలోమీటర్లు వెళ్లవలసి ఉంటుందని తద్వారా ప్రజలు అనేక రకాలుగా అనేక ఇబ్బందులు పడుతున్నారని వాటిని దృష్టిలో ఉంచుకొని కొత్త పంచాయతీల పునర్విభజనలో భాగంగా వడిగేపల్లి పంచాయతీ పరిధిలోని బోయలపల్లి, బిఎన్ తండా, బత్తలపల్లి, గొల్లపల్లి గ్రామాల ప్రజలు మంగళవారం పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ కమలాబాయికి లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా గ్రామాలకు పంచాయతీ కేంద్రమైన వడిగేపల్లి ఎనిమిది నుంచి పది కిలోమీటర్ల దూరం ఉంటుందని రవాణా సౌకర్యం కూడా చాలా ఇబ్బందిగా మారిందని, బోయలపల్లి పంచాయతీ కేంద్రంగా పునర్విభజన కోసం స్థానిక మంత్రి సవితమ్మకు సైతం విన్నవించుకున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్న విజన్ 2047 అనుగుణంగా మేము అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహమూర్తి, జయరాంనాయక్, హరీష్‌రెడ్డి, చంద్రనాయక్, నాగేనాయక్, వెంకటేశ్వర్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, అశ్వర్థనారాయణ, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా కార్యదర్శిగా మాకం శ్రీకాంత్

గుత్తి, డిసెంబర్ 23 ప్రభాతవార్త



మాకం శ్రీకాంత్ (ఫైల్‌ఫోటో)

ఆంధ్రప్రదేశ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీస్ జిల్లా కార్యదర్శిగా గుత్తికి చెందిన మాకం శ్రీకాంత్ నియమించబడ్డారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు భాస్కరరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధి పరిశ్రమల ప్రోత్సాహానికి తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఆయన నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# బీజేపీ నాయకులు మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతున్నారు

**-కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి**
**-సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి**




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నారాయణస్వామి

గుంతకల్లు, డిసెంబర్ 23 ప్రభాతవార్త

బీజేపీ నాయకులు మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి ధ్వజమెత్తారు. దేశాన్ని మతం ఆధారంగా విభజించాలనుకోవడం అసంభవమన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటి పాలకుల లాగా మాజీ ప్రధాని వాజ్‌పేయి మత విద్వేషాలను రెచ్చగొట్టలేదని గుర్తు చేశారు. అనేక కులమతాల సమ్మేళనమైన 144 కోట్ల జనాభా కలిగిన భారతదేశాన్ని హిందూ దేశంగా ప్రకటించడం వారి సంకుచిత్వానికి నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కిందన్నారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న ముఖ్యమంత్రి మాట తప్పారన్నారు. ప్రభుత్వ పాలన రెండేళ్లు గడుస్తున్నా ఇంతవరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదన్నారు. లక్షలాదిగా మిగిలిపోయిన నిరుద్యోగులకు ఉద్యోగ భృతి కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు తొలగించడం దుర్మార్గమన్నారు. అంతకుముందు సిపిఐ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు గోవిందు, జిల్లా నాయకులు వీరభద్రస్వామి, పట్టణ కార్యదర్శి సాకే గోపీనాథ్, సహాయ కార్యదర్శి గౌస్, మండల కార్యదర్శి రాము రాయల్, నాయకులు ఈశ్వరయ్య, దేవేంద్ర, ఏఐఎస్ఎఫ్ నాయకులు వినోద్, వెంకట్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడి విద్యార్థులకు దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేసిన దృశ్యం

గుత్తి, డిసెంబర్ 23 ప్రభాతవార్త

మండలంలోని జక్కలచెరువు ఆర్ఎస్‌లో ఉన్న పాఠశాలలోని అంగన్‌వాడి విద్యార్థులకు సిడిపిఓ భారతి మంగళవారం యూనిఫాం దుస్తులను పంపిణీ చేశారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్ అతని మిత్రులు శీను, హరి, కళ్యాణ్, హనుమేష్‌లు 25 వేల రూపాయలు విలువ చేసే దుస్తులను విరాళంగా అందించారు. దీంతో 25 మంది పిల్లలకు వారి తల్లిదండ్రుల సమక్షంలో వాటిని పంపిణీ చేశారు. స్థానికంగా ఉన్న స్కూలును మోడల్ ఫౌండేషన్ స్కూల్‌గా ఎంపిక చేసినప్పటి నుండి ప్రత్యేక వసతులు ఉన్నాయని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కేశవనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ దస్తగిరిమ్మ, పాఠశాల కమిటీ చైర్మన్ హనుమంతు, అంగన్‌వాడి టీచర్ రామాంజినమ్మ, పాల్గొన్నారు.

# కుల గణనతోనే యాదవులకు సముచిత న్యాయం

**యాదవులను గుర్తించిన పార్టీలకే తమ సంపూర్ణ మద్దతు**
**28న జిల్లా యాదవ్ మహాసభను విజయవంతం చేయండి**
**రాష్ట్ర, జిల్లా యాదవ సంఘం నాయకులు**



సమావేశమైన యాదవ కుల సంఘ నాయకులు

సోమందేపల్లి డిసెంబర్ 23 ప్రభాత వార్త

రాష్ట్రవ్యాప్తంగా కుల గణన జరిగితేనే యాదవుల నిష్పత్తి ప్రకారం రాజకీయ వాటా దక్కే న్యాయం జరుగుతుంద ని రాష్ట్ర, జిల్లా యాదవ సంఘం నాయకులు పేర్కొన్నారు మంగళవారం సత్యసాయి జిల్లా హిందూపూర్ నియోజకవర్గంలో ఆర్ అండ్ బి అతిథి గృహం లో చిలమత్తూరు, లేపాక్షి ,హిందూపూర్ ముఖ్య మైన యాదవ కుల సంఘం నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడమైనది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ కేశవయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి లు దేవా నరసింహ యాదవ్, లక్ష్మీనారాయణ యాదవ్, జిల్లా బిసి సంఘాల అధ్యక్షులు శ్రీరాములు యాదవ్, జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసప్ప యాదవ్, జిల్లా నాయకులు వరప్రసాద్ యాదవ్, ముఖ్యులుగా హాజరై మాట్లాడుతూ దేశ ,రాష్ట్రం లో కులగనన జరిగితేనే యాదవుల నిష్పత్తి ప్రకారం స్థానిక ఎన్నికల నుండి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య

యాదవులకు రిజర్వేషన్లు కల్పన జనాభా దామాషా ప్రకారం గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకున్యాయం జరుగుతుందని అందుకోసమే కులగనన జరిగిన తరువాత స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు దాదాపు రాష్ట్రంలో 80 లక్షల పైచిలుకు జనాభా 20 కలిగి ఉన్నామని సత్యసాయి జిల్లాలో 5 లక్షలు దాకా గొల్ల యాదవ కులస్తులు ఉన్నారని 15 నిష్పత్తి ప్రకారం రాష్ట్రంలో జిల్లాలలో నియోజకవర్గ మండలాల వార్డులలో రాజకీయ వాటా దక్కలేదని ఇప్పటినుండి అయినా తమ వాటా ప్రకారం యాదవులు రాజకీయ ఎదుగుదలకు ప్రభుత్వాలు ఎక్కువ సీట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు గ్రామ స్థాయి నుండి ప్రతి ఒక్క యాదవుడు ఐకమత్యంతో ఉండాలని రాష్ట్ర, జిల్లా సంఘాల పిలుపుమేరకు ముందుకు సాగుతూ తమ మత ఐకమత్యాన్ని చాటాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు వీటన్నిటిని గుర్తించుకొని యాదవులకు సముచిత స్థానం కల్పించిన పార్టీలకే తమ మద్దతును ప్రకటిస్తామని లేని ఎడల ఏ పార్టీనైనా కనుమరుగు చేసే సత్తా సమర్థత యాదవులకు ఉందని గుర్తు చేశారు సత్యసాయి జిల్లాలో గణేష్ సర్కిల్ సాయి హారం ఫంక్షన్ హాల్ లో ఈ నెల 28న యాదవ మహా సభ నిర్వహిస్తున్నామని అందుకోసం ప్రతి ఒక్క యాదవ కుల బంధువులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని జిల్లా సంఘం నాయకులు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో అనంతపూర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభాకర్ యాదవ్, జైపాల్ యాదవ్, లేపాక్షి నారాయణస్వామి యాదవ్ సోమందేపల్లి మండల యాదవ సంఘం అధ్యక్షులు మహేష్ యాదవ్, హిందూపూర్ చంద్రమోహన్ యాదవ్, మురళి శంకర్ యాదవ్, టీచర్ కొండయ్య యాదవ్,రంగప్ప యాదవ్, గణేష్ యాదవ్, తిప్పన్న యాదవ్, మూర్తి యాదవ్, లక్ష్మణ యాదవ్, జయరాం యాదవ్, నాగరాజు యాదవ్, శ్రీనివాసులు యాదవ్, హరి యాదవ్, నరసింహప్ప యాదవ్, క్రిష్టఫ యాదవ్, సత్యనారాయణ యాదవ్, బొజ్జప్ప యాదవ్, బాలు యాదవ్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

శ్రీ సత్యసాయి జిల్లా (వైద్యము)డిసెంబర్ 23 ప్రభాతవార్త:



పల్స్ పోలియో కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న జిల్లా అధికారులు

శ్రీ సత్య సాయి జిల్లాలో 0 నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలకు నిర్వహించిన పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. డిసెంబర్ 22, 2025 తేదీన జిల్లావ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 1,98,028 మంది చిన్నారులకు పోలియో చుక్కలు అందించారని, జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 4,074 పోలియో బూత్‌ల ద్వారా వైద్య సిబ్బంది, ఆశా మరియు అంగన్వాడీ కార్యకర్తలు సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించామనీ 1,88,268 మంది పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు అందించామన్నారు. కార్యక్రమం అనంతరం, ఐదుసంవత్సరాలలోపు వయస్సు ఉన్న ప్రతి పిల్లవాడు పోలియో చుక్కలు పొందాడా లేదా అన్నదానిపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టామని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ కే. సురేష్ బాబు తెలిపారు. ఆయనబృందం గ్రామాలు, పట్టణాలలో ఇంటింటికి వెళ్లి పరిశీలన చేపట్టి, మిగిలిపోయిన పిల్లలనుగుర్తించి వెంటనే పోలియోచుక్కలు వేయించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం జిల్లాలో 99.50శాతం విజయవంతంగా అమలైందని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, పోలీస్ శాఖ, లాంటి పలు శాఖలు పూర్తి సహకారం అందించాయని తెలిపారు.

# కూటమి ప్రభుత్వంలో కుదేలైన వ్యవసాయ రంగం

పుట్టపర్తి, డిసెంబర్ 23, ప్రభాతవార్త



ఆవుటాల రమణారెడ్డి

ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఎటువంటి ప్రోత్సాహం లేక వ్యవసాయ రంగం కుదేలవుతోందని శ్రీ సత్యసాయి జిల్లా మాజీ వ్యవసాయ సలహా మండల్ చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి విమర్శించారు. డిసెంబర్ 23న రైతుల సంక్షేమం కోసం పాటుపడ్డ దివంగత మాజీ ప్రధాని చరణ్ సింగ్ జయంతి పురస్కరించుకొని జాతీయ రైతు దినోత్సవం ప్రాధాన్యతను స్మరించుకుంటూ విలేకరుల సమావేశం నిర్వహించారు. జిల్లా రైతాంగానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపిన ఆయన, రైతుల అభివృద్ధి సంక్షేమం ఆధునిక వ్యవసాయ పద్ధతులు న్యాయమైన విధానాలు అమలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వ నీదే అన్నారు. గత వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో డిసెంబర్ 23న మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు రైతు దినోత్సవ కార్యక్రమాలు జరిపి రైతులకు ఎన్నో ప్రోత్సాహకాలు ఇచ్చేదన్నారు. ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టి ఆర్బికేలు, నియోజకవర్గానికి ఒకటి చొప్పున లేబరేటరీలు బహుళ సార్థక ప్రయోజక గోదాములు, డ్రోన్లు, ధరలస్థిరీకరణ, మద్దతుధర కొనుగోలు కేంద్రాలుఏర్పాటు రైతులకు కావలసిన విత్తనములు ఎరువులు సమృద్ధిగా సరఫరా చేసి ఎన్నో రకమైన ఉపయోగం లు కలిగేవన్నారు. ఇంతవరకు కూడా రైతులకు సాయం చేసిన పాపాన పోలేదన్నారు. గతంలో వైఎస్ఆర్ ప్రభుత్వంలో ఇన్సూరెన్స్ ప్రీమియం ప్రభుత్వమే చెల్లించేదనీ, ఇప్పుడు మామిడి చెట్లకు హెక్టార్కు 4500 చొప్పున కట్టించుకొని, రాష్ట్ర ప్రభుత్వం వాటా చెల్లించకపోవడంతో ఇన్సూరెన్స్ అనేది ప్రకటించడం అనుమానాస్పదంగా మారిందన్నారు. దయచేసి జిల్లాకు చెందిన శాసనసభ్యులు పార్లమెంట్ సభ్యులు మంత్రులు దీనిపైన సమీక్ష చేసి రైతులకు న్యాయం చేస్తే కనీసం పంట పోయిన దానికి ఎంతో కొంత ఉపశమనం కలుగుతుందన్నారు. ఈ ప్రభుత్వంలో నాణ్యమైన ఎరువులు సబ్సిడీ మరింత పెంచి సరఫరా చేసి కావలసిన విత్తనములు సరఫరా చేసి రైతాంగని ఆదుకొని ముఖ్యంగా టమోటా రైతు మొక్కజొన్న మామిడి చీనా అరటిరైతులు గిట్టుబాటు ధర లేక దారుణంగా నష్టపోతున్న రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యే ఎంఎస్ రాజుకు సన్మానం

రొళ్ల డిసెంబర్23 ప్రభాతవార్త:



ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సన్మానించిన రొళ్ల టిడిపి నాయకుల దృశ్యం

మండలంలోని స్థానిక టిడిపి శ్రేణులు ఎమ్మెల్యే ఎమ్మెల్సీ రాజును సన్మానించారు. శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షు డిగా నియమితు లైన ఎమ్మెల్యే ఎంఎస్ రాజును మండల నాయకు లు రాష్ట్ర కుంచిటి గా ఒక్కలిగా సాధికార సమితి కన్వీనర్ పాండురంగప్ప, కో క్లస్టర్ కన్వీనర్ మారుతి, మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రవి, రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి కే ఎన్ పల్లి సురేష్ మంగళవారం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతపురంలోని ఆయన నివాసంలో కలిసి శాలువా కప్పి పూలమాలలతో శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

# నేర నియంత్రణకే డ్రోన్ ఆపరేషన్లు

**-రూరల్ సిఐ జనార్ధన్**

లేపాక్షి, డిసెంబర్ 23 ప్రభాతవార్త



డ్రోన్ ఆపరేషన్ నిర్వహిస్తున్న దృశ్యం

లేపాక్షి మండలంలో నేరాలు నియంత్రించడానికి డ్రోన్ ఆపరేషన్లను చేపట్టడం జరిగిందని హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్, లేపాక్షి ఎస్ఐ నరేంద్రలు తెలిపారు. మంగళవారం లేపాక్షి పరిసరాల్లోని అటవీ ప్రాంతంలో డ్రోన్ ఆపరేషన్ కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ జనార్ధన్, ఎస్ఐ నరేంద్రలు మాట్లాడుతూ అటవీ ప్రాంతాల్లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేసేందుకు ప్రత్యేక డ్రోన్ పర్యవేక్షణ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అటవీ ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తుల సంచారం, అసాంఘిక కార్యకలాపాలు, ప్రజా భద్రతకు భంగం కలిగించే పరిస్థితులను గుర్తించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నట్టు వారు తెలిపారు. డ్రోన్ల సాయంతో అటవీ ప్రాంతాల్లోని భౌగోళిక పరిస్థితులతో పాటు రహదారులు, చెరువులు, అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తులను రికార్డు చేయడం జరిగిందన్నారు. ఇలాంటి డ్రోన్ పర్యవేక్షణలు తరుచుగా జరగడం వల్ల నేర నియంత్రణ అక్రమ కార్యకలాపాలు అరికట్టేందుకు సులభం అవుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులతో పాటు సాంకేతిక సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

09ATP27_09ATP27.qxd 23-12-2025 PM 10:22 Page 1



# నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహిత రాజుకు ఘన సన్మానం

**-హాజరైన ఎస్ఐ, గవిమఠం ఏసీ, ఎంఈవో తదితరులు**

ఉరవకొండ, డిసెంబరు 23 ప్రభాతవార్త



అవార్డు గ్రహిత మీనుగ రాజును సన్మానిస్తున్న దృశ్యం

దళిత సాహిత్య అకాడమి ద్వారా డా॥బి.ఆర్.అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డును అందుకున్న ఉరవకొండ పట్టణానికి చెందిన ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మీనుగ రాజు ఘన సన్మానం అందుకున్నారు. పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో మంగళవారం అట్టహాసంగా జరిగిన కార్యక్రమానికి యుపీఎస్ ఎస్ఐ పి.జనార్ధననాయుడు, వజ్రకరూరు తహశీల్దార్ నరేష్‌కుమార్, గవిమఠం సహాయ కమీషనర్ కె.రాణి, వజ్రకరూరు ఎంఈవో సి.ఎర్రిస్వామి, విడపనకల్లు మండల పరిషత్ ఏవో ఎం.భాస్కర్‌బాబు, మాజీ ఎంపీపీ ఏ.సి.ఎర్రిస్వామి తదితరులు హాజరై షాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీనుగ రాజు ఎంఆర్‌పీఎస్‌లో (దండోరా) కార్యకర్త స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర ఉపాధ్యక్షుడి స్థాయికి చేరుకొని 30 సంవత్సరాలుగా దళితుల హక్కుల పరిరక్షణకై ఎన్నో ఉద్యమాలను చేపట్టి అందరి మన్ననలు పొందారన్నారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని అవార్డు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యువజన సంఘం గౌరవాధ్యక్షుడు తమ్మన్న, ఎరికల సంఘం నాయకులు సాకే పురుషోత్తం, వీరేష్, గోవిందు, వివిధ సంఘాల నాయకులు జయ ప్రకాష్, దివాకర్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**-గురువు డి.ఎర్రిస్వామి జ్ఞాపకార్థం శిష్యుడు మదమంచి ప్రసాద్ సేవ**

ఉరవకొండ, డిసెంబరు 23 ప్రభాతవార్త



10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన దృశ్యం

విఠల్ రుక్మిణీ విజయ వృద్ధ అనాథాశ్రమం వ్యవస్థాపకులు, విజయ ట్యుటోరియల్స్ అధినేత, విద్యావేత్త దివంగత డి. ఎర్రిస్వామి జ్ఞాపకార్థం ఆయన శిష్యుడు, ఉపాధ్యాయుడు మదమంచి ప్రసాద్, మందమంచి ఉషారాణి దంపతులు మంగళవారం ఉరవకొండ నియోజకవర్గంలోని విడపనకల్లు మండలం పెద్ద కొట్టాలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మదమంచి ప్రసాద్ మాట్లాడుతూ ఇటీవలే అనారోగ్యంతో మరణించిన విద్యావేత్త డి.ఎర్రిస్వామి విజయ ట్యుటోరియల్స్ ద్వారా వేలాది మందికి విద్యాబుద్ధులు నేర్పి వారి జీవితాలకు బంగారు బాట వేసి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఆయన శిష్యులు నేడు జిల్లా వ్యాప్తంగా వేలాది మంది ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో రాణిస్తున్నారన్నారు. ఆయన అనాథ వృద్ధులకు ఆశ్రయం కల్పించడానికి విఠల్ రుక్మిణీ విజయ వృద్ధ అనాథాశ్రమాన్ని నెలకొల్పి ఎందరికో అన్నీతానై అండగా నిలిచారన్నారు. విఠల్ రుక్మిణీ ఆలయాలు నిర్మించి ఆధ్యాత్మికను పంచారని, ప్రభుత్వాసుపత్రిలో కొన్ని సంవత్సరాలపాటు నిత్యాన్నదాన కార్యక్రమాన్ని కొనసాగించారన్నారు. ఆయన భౌతికంగా దూరమైనా ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శేషగిరి, ఎస్ఎంసీ ఛైర్మెన్ రాముడు, గ్రామ పెద్దలు గొర్తి శ్రీనివాసులు, మృత్యుంజయ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 27న 'ఛలో రాజ్‌భవన్' కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**-కరపత్రాలు విడుదల చేసిన వ్యవసాయ కార్మిక సంఘాలు**

ఉరవకొండ, డిసెంబరు 23 ప్రభాతవార్త



కరపత్రాలు విడుదల చేస్తున్న ఉభయ వ్యవసాయ కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు

పని హక్కును కాలరాసి, మహాత్మా గాంధీ పేరును తొలగించి జీరామ్ జీ పేరుతో తెచ్చిన ఉపాధి కొత్త చట్టాన్ని రద్దు చేయాలని, 2005 చట్టాన్ని బలోపేతంచేసి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉభయ వ్యవసాయ కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 27న నిర్వహించ తలపెట్టిన ఛలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని జయ ప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కేశవరెడ్డి, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (సీపీఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ముందుగల జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ముందు మంగళవారం ప్రజా సంఘాల నాయకులతో వారు ఛలో రాజ్ భవన్ కార్యక్రమం కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ జోర్‌గార్, మిషన్ అజీవిక గ్రామీణ్ అనే కొత్త బిల్లును తెచ్చి కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు అన్యాయం చేస్తూ రాష్ట్రాలపై భారం పడే విధంగా చర్యలకు పూనుకొందని రాష్ట్ర ప్రభుత్వం దీన్ని అడ్డుకొని కూలీలకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. పేదలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి హామీను ఎలా నిర్వీర్యం చేయాలన్న విషయమై మోదీ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించిందన్నారు. కొత్త బిల్లువల్ల కూలీలకు ఒరిగేదేమీ లేదని వేతనాల పెరుగుదల, పని దినాల పెంపు సవ్యంగా లేకపోవడం, సగటు వేతనం 240 రూపాయలకు తగ్గించడం జరిగిందన్నారు. యుపీఏ ప్రభుత్వంలో ఉపాధి చట్టం తెచ్చిన సమయంలో కేంద్రం 90శాతం, రాష్ట్రాలు 10శాతం నిధులు ఉపాధి హామీకు కేటాయించాలని నిర్ణయిస్తే ప్రస్తుత మోదీ ప్రభుత్వం రాష్ట్రాల మీద భారం పెరిగేలా బిల్లు తెచ్చిందన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కూడా ఎన్డీఏలో భాగస్వామి కాబట్టి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మోసపూరితమైన కుట్రలను వ్యతిరేకించి ప్రశ్నించకపోతే రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం (సీపీఎం) జిల్లా అధ్యక్షులు ఎ.రంగారెడ్డి, కౌలు రైతు సంఘం తాలుకా కార్యదర్శి పెద్దముష్టూరు వెంకటేష్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డి.సుల్తాన్, గెన్నే మల్లేసి తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎంఎస్.రాజుకు జిల్లా అధ్యక్ష పదవి రావడం పట్ల సంబరాలు

అగళి, డిసెంబర్ 23 ప్రభాతవార్త

ఎమ్మెల్యే ఎంఎస్.రాజుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, రాష్ట్ర టిడిపిఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి సహకారంతో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవిని అధికారికంగా ప్రకటించారు. బుధవారం అధ్యక్ష పదవి ప్రకటించిన అనంతరం మొదటి సారిగా 10 గంటలకు ఎంఎస్.రాజు మడకశిర పట్టణానికి విచ్చేయచున్నారని జడ్పిటిసి ఉమేష్, ఎంపిపి రేణుకా కామరాజు, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, కన్వీనర్ తిప్పేస్వామి, సీనియర్ నాయకులు ఎస్‌వి చలపతి, మార్కెట్‌యార్డు డైరెక్టర్లు కెంచు యాదవ్, శివరాములు తదితరులు ఎంఎస్.రాజుకు పదవి దక్కడం పట్ల విజయవంతం చేయండి అని కోరారు. ఈ ర్యాలీకి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ర్యాలీ అనంతరం క్యాంపు ఆఫీస్ వద్ద అభినందన సభ ఉంటుందని అందులో పాల్గొనాలని కోరారు.

# సీఎంఆర్ఎఫ్ సాయం బాధల్లో ఉన్నవారిని ఆదుకొంటోంది

**-తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు**

**-81 మంది లబ్దిదారులకు రూ.37.95 లక్షల చెక్కులు పంపిణీ**



సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న వారితో టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు

ఉరవకొండ, డిసెంబరు 23 ప్రభాతవార్త

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా అందిస్తున్న సాయం అనారోగ్యంతో బాధపడుతున్న ఎందరినో ఆదుకొంటోందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు అన్నారు. రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు, విడపనకల్లు, కూడేరు మండలాలకు చెందిన 81 మంది లబ్దిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ సాయం 37,95,220 రూపాయల చెక్కులను ఉరవకొండ మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మంగళవారం పయ్యావుల శ్రీనివాసులు పంపిణీ చేశారు. వజ్రకరూరు మండలానికి చెందిన 27 మంది లబ్దిదారులు, విడపనకల్లు మండలానికి చెందిన 23 మంది లబ్దిదారులు, కూడేరు మండలానికి చెందిన 31 మంది లబ్దిదారులు చెక్కులు అందుకున్న వారిలో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఆమిద్యాల గ్రామంలో సామాజిక తనిఖీ గ్రామసభ

**-తనిఖీ వివరాలు వెల్లడించిన డీఆర్‌పీ**

ఉరవకొండ, డిసెంబరు 23 ప్రభాతవార్త



ఆమిద్యాల గ్రామంలో జరిగిన సామాజిక తనిఖీ గ్రామసభ

మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలోని పెన్నోబిళేసుని ఆలయం ఆవరణంలో మంగళవారం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ గ్రామసభ జరిగింది. గ్రామసభకు సర్పంచ్ శ్రీరాములు అధ్యక్షత వహించగా మాజీ ఎంపీపీ సుంకరత్నమ్మ, పూర్వ ఏపీవో విమల, సామాజిక తనిఖీ డీఆర్‌పీ ఆంజినేయులు నాయక్, పంచాయతీ కార్యదర్శి శ్రీరాములు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఆర్‌పీ ఆంజినేయులు నాయక్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆమిద్యాల గ్రామంలో 45,83,567 రూపాయలు విలువైన పనులు జరుగగా కూలీలకు 44,33,062 రూపాయలు, మెటీరియల్‌కు 1,50,505 రూపాయలు ఖర్చు చేశారన్నారు. గ్రామంలో జరిగిన పనులను తనిఖీ చేయడం జరిగిందని వాటి వివరాలను వెల్లడించారు. ఏవైనా అభ్యంతరాలు ఉన్నా, లోటుపాట్లను తెలియజేయాలనుకున్నా ప్రజావేదికకు హాజరై తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ టీఏ రామకృష్ణ, ఎఫ్ఏ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# జలాలపురంలో వైభవోపేతంగా గ్రామ దేవర వేడుకలు

**హాజరైన అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు**

**జనంతో కిటకిటలాడిన జలాలపురం**

బత్తలపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త





వేడుకలకు హాజరైన వైఎస్సార్సీపీ నేత కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, తదితరులు

మండలంలోని జలాలపురం గ్రామంలో వెలసిన పెద్దమ్మతల్లి. గ్రామ దేవర వేడుకలు అంగరంగ వైభవంగా మంగళవారం నిర్వహించారు.గ్రామంలో ఐక్యతలోపించడం, కరువు కాటకాలు వంటి కారణాలతో గ్రామస్థులందరూ కలిసి జాతరను నిర్వహించాలని నిర్ణయించారు. అందులో భాగంగా 20వ తేదీన రాత్రి 8గంటలకు పెద్దమ్మతల్లి కథతో వేడుకలను ప్రారంభించారు. 22వతేదీ వరకు కథను కొనసాగించారు. రాత్రి 7 గంటలు నుంచి 12 గంటల వరకు పెద్దమ్మస్వామి దేవర పోతులు ఊరేగింపు నిర్వహించారు. రాత్రి 10 గంటలకు పెద్దమ్మతల్లి అమ్మవారి దగ్గర రతివేయుట అనంతరం 12 గంటలకు దేవరపోతులు అమ్మవారికి బలిదానం చేయడం జరిగింది. 23వ తేదీన తెల్లవారుజామున 3గంటల వరకు అమ్మవారికి జ్యోతులు. బోనాలు కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారికి వందలాది మంది మహిళలు కుంకుమార్చన, విశేష అలంకరణ చేశారు. బంధువులను, స్నేహితులను విందులకు ఆహ్వానించారు. దీంతో గ్రామంలోని వీధులు. రహదారులు, వాహనాలతోనూ జనాలతోనూ కిటకిటలాడాయి. హాజరైన అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు. జలాలపురంలో మంగళవారం నిర్వహించిన దేవరకు దర్మవరం నియోజకవర్గంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. వైఎస్సార్సీపీ నేత కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, బీజేపీ నేత హరీష్ బాబులతో ఆయా పార్టీల నేతలు హాజరయ్యారు.

# జాతీయ సైకిల్ పోలోగేమ్ కు ఎంపికైన యశోద పాఠశాల విద్యార్థులు

ధర్మవరంటౌన్, డిసెంబరు23 ప్రభాతవార్త

ఈనెల 26 నుంచి 29వరకు బీహార్ లో జరుగుతున్న జాతీయ సైకిల్ పోలోగేమ్‌కు ఆంధ్రప్రదేశ్ జట్టుతరపున యశోదపాఠశాల విద్యార్థులు ఎంపికైయ్యారు. మంగళవారం ఆవిద్యార్థులను పాఠశాల డైరెక్టర్ పృద్విరాజ్, రాష్ట్ర అధ్యక్షులు సీహెచ్ రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి రేవంత్, ప్రిన్సిపల్ అనూప కుమార్లు ప్రత్యేకంగా అభినందించారు. ఎంపికైన విద్యార్థులు అశోక్, శ్రీనివాస్, శివ, సురేష్, అభిలాష్ ను బాగా రాణించి రాష్ట్రానికి మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు.





ఎంపికైన విద్యార్థులు

# విద్యుత్ సబ్ స్టేషన్ స్థల పరిశీలన చేసిన ఈఈ

అమరాపురం డిసెంబర్ 23 ప్రభాతవార్త



సబ్ స్టేషన్ స్థల పరిశీలన దృశ్యం

అమరాపురం మండల పరిధిలోని చిట్నడుకుగ్రామం వద్ద నూతనంగా విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడానికి కావలసిన స్థలాన్ని హిందూపురం విద్యుత్ ఈ ఈ చంద్రనాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక అమరాపురం విద్యుత్తు ఏ ఈ సిద్దేశ్వర ద్వారా దీనికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో దీనికి సంబంధించిన పనుల ప్రారంభించడానికి ఉన్నతాధికారులతో మాట్లాడి చొరవ తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు మాజీ వైస్ ఎంపీపీ నాగభూషణ్, చెన్న బసప్ప బసవరాజు మాజీ డీలర్‌రామన్న నాగరాజు వివేక్‌తిప్పేస్వామి ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ఏర్పాటుకు సిమెంటు వితరణ

హిందూపురం టౌన్ డిసెంబర్ 23 ప్రభాతవార్త



దాతలను సన్మానిస్తున్న చైర్మన్

హిందూపురం పట్టణంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ సూగూరు ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేయనున్న 45 అడుగుల ఆంజనేయస్వామి ఏకశిలా విగ్రహ ఏర్పాటుకు దాతలు గోవిందు, ప్రభాకర్ రెడ్డిలు విగ్రహ ఏర్పాటు కోసం 75 సిమెంట్ పాకెట్లను విరాళంగా విగ్రహ కమిటీ చైర్మన్ వైసీ చంద్రశేఖర్ కు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ వైసీ చంద్రశేఖర్, ట్రస్ట్ సభ్యుడు రాయల గోపాల్ తదితరులు దాతలను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

# చిట్నడుకులో కరెంటోళ్ళ జన బాటకు విశేష స్పందన

**విద్యుత్ సమస్యలపై గ్రామస్థాయిలో ఈఈ పర్యటన**

అమరాపురం డిసెంబర్ 23 ప్రభాతవార్త



కరెంటోళ్ళ జన బాట కరపత్రాలు విడుదల దృశ్యం



వినతిని స్వీకరిస్తున్న ఈఈ

మండల పరిధిలోని చిట్నడుకు గ్రామం నందు మంగళవారం సిఎండి లో తోటి శివశంకర్ ఆదేశాల మేరకు కరెంటటోళ్ళ జన బాట కార్యక్రమాన్ని విద్యుత్ శాఖ హిందూపురం ఈఈ చంద్రనాయక్, అమరాపురం ఏఈ సిద్దేశ్వర లు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి వాడవాడను పరిశీలించడంతోపాటు ప్రజల నుండి విద్యుత్తు సౌకర్యం మరియు సమస్యల పట్ల వినతులను స్వీకరించడం నిర్వహించారు. ముఖ్యంగా చిన్న చిన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కారం చూపుతూ మరియు స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకోవడానికి విద్యుత్ అధికారులు తమ సిబ్బందితో పర్యటించడం పట్ల గ్రామ ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టడం ద్వారా ప్రజలు విద్యుత్ సమస్యలను తెలియజేయడంతో పాటు స్థానికంగా ఉన్న సిబ్బందిని అప్రమత్తం చేయడానికి వీలుంటుంది అని ప్రజలు విద్యుత్తు అధికారులకు తెలియజేశారు. ముఖ్యంగా గడపగడపకు వెళ్లి వినియోగదారుల యొక్క సమస్యలను తెలుసుకోవాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఈఈ చంద్రనాయక్ తెలిపారు. ట్రీ కటింగ్ మరియు లైన్లో ఉన్న సమస్యలను సిబ్బంది ద్వారా పరిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి నాయకుడు, మాజీ టిడిపి పంచాయతీ కన్వీనర్ చెన్న బసప్ప, మాజీ వైస్ ఎంపీపీ నాగభూషణ్, టిడిపి నాయకులు బసవరాజు, నాగరాజు ,నాగభూషణ్, ఈరన్న తిప్పేస్వామి, మంజు స్వామి, వివేక్ ఈ ప్రాంతంలోని రైతులు అత్యధికంగా వక్క తమలపాకు తోటలను అత్యధికంగా సాగు చేశారని లో వోల్టేజ్ సమస్య అధికంగా ఉన్నట్లు తక్షణం పరిష్కరించి న్యాయం చేయాలని ప్రభుత్వం మంజూరు చేసిన సబ్ స్టేషన్ పనులను ప్రారంభించి న్యాయం చేయాలని తదితరులు పాల్గొన్నారు. చిట్టనడుకులోని ఎస్సీ కాలనీ మరియు మాల కాలనీ బీసీ కాలవనీలలో విద్యుత్ సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవాలని అధికారులకు వినతి అందజేశారు. ఈ సందర్భంగా లైన్ ఇనస్పెక్టర్ ఆలస్యంగా రావడంతో ఈఈ ఫైర్ అయ్యారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కరెంటోళ జన బాట కార్యక్రమానికి కూడా ఆలస్యంగా రావడం పట్ల అసహనం వ్యక్తం చేశారు

# ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సమీ

బత్తలపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త



ముస్టూరు సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న డివిజన్ అభివృద్ధి అధికారి

రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఆయా శాఖల అధికారులతో డివిజనల్ అభివృద్ధి అధికారి జనార్దన్ రావు సమీక్ష నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రమైన బత్తలపల్లి లోని మండల పరిషత్ కార్యాలయంలో డివిజనల్ అధికారి జనార్దన్ రావు వివిధ శాఖల అధికారులతో నిర్వహించి ఆయా శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకుంటూ వాటిని సక్రమంగా అమలు అయ్యేలా చూడాలని వారికి సూచించారు. అంతకుమునుపు ఈదుల ముష్టురు పంచాయతీ కేంద్రంలో సచివాలయాన్ని సందర్శించారు.అక్కడ నిర్మిస్తున్న షెడ్డు, నిర్వహిస్తున్న సర్వేలను పంచాయతీ కార్యదర్శితో అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహా నాయుడు, డిప్యూటీ ఎంపీడీవో క్రిష్టప్ప,గ్రామ సచివాలయాల అధికారి రామ్మోహన్ నాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హత్య చేయబడ్డ పంచాయతీ కార్మికునికి... నిమ్మల విద్యాధరణి నివాళులు

గోరంట్ల, డిసెంబర్ 23 ప్రభాతవార్త



నివాళులర్పిస్తున్న విద్యాధరణి

గోరంట్ల పట్టణంలోని రాజీవ్‌కాలనీలో గత సోమవారం పారిశుద్ధ్య కార్మిక డ్రైవర్‌గా పనిచేస్తున్న వాల్మీకి చంద్రశేఖర్ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం చంద్రశేఖర్ అంత్యక్రియల నేపథ్యంలో మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి పట్టణంలోని రాజీవ్‌కాలనీకి చేరుకొని చంద్రశేఖర్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని భార్య పుష్పావతిని వారి ముగ్గురు కుమార్తెలను కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని వారికి సూచించారు. జరిగిన సంఘటనను మంత్రి సవితమ్మ దృష్టికి తీసుకెళ్లి మీ కుటుంబానికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేసేందుకు కృషి చేస్తానని ఆమె వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వృషభదేవుడు, పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్‌కు తీవ్రగాయాలు

బత్తలపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త



ప్రమాదంలో గాయపడిన కానిస్టేబుల్ రామాంజనేయులు

అనంతపురం కదిరి జాతీయ రహదారిపై మండల కేంద్రమైన బత్తలపల్లి బైపాస్లోని వై జంక్షన్ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రత్యక్షసాక్షులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మవరం మండలం గొట్లూరు గ్రామానికి చెందిన కానిస్టేబుల్ దాసరి రామాంజనేయులు వ్యక్తిగత పనులపై అనంతపురం వెళ్లి తిరిగి స్వగ్రామానికి ద్విచక్రవాహనంలో వస్తున్నాడు. ఇదే సమయంలో బత్తలపల్లి నుంచి యర్రాయపల్లికి వెలుతున్న ఆటోరాంగ్‌రూటులో వచ్చి ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంలో వెలుతున్న రామాంజనేయులు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే క్షతగాత్రున్ని ఆర్డీటి ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. సమాచారం అందుకున్న బత్తలపల్లి పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# విద్యుత్ ఆదాను ప్రతి ఒక్కరు పాటించాలి

**-ఏడిఈ నాగేంద్ర**

గుంతకల్లు, డిసెంబర్ 23 ప్రభాతవార్త



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

విద్యుత్ ఆదాను ప్రతి ఒక్కరు పాటించాలని ఏడిఈ నాగేంద్ర పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణ శివారులోని ఆలూరు రోడ్డులో ఉన్న విద్యుత్ భవన్ వద్ద "కరెంటోళ్ల జనబాట" పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూవినియోగదారులకు నాణ్యమైనవిద్యుత్ అందించాలన్నలక్ష్యంతో జనబాట కార్యక్రమానికి శ్రీకారంచుట్టామని పేర్కొన్నారు. విద్యుత్‌సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ప్రతి మంగళ, శుక్రవారాల్లో నిర్దేశితగ్రామాలు, వార్డులకువెళ్లి సమస్యలను గుర్తించాలన్నారు. పాఠశాలలు, అంగన్‌వాడి ప్రాంగణాలపై ప్రత్యేకదృష్టి సారించాలన్నారు. సోలార్ ప్లాంట్లు, స్మార్ట్‌మీటర్లపై ప్రజలకు అవగాహనకల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి-1 ఏఈ ప్రసన్నకుమార్, లైన్ ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మెన్లు పాల్గొన్నారు.

# వేమారెడ్డి విగ్రహం ఏర్పాటుకు... పడిగి ఫ్యామిలీ విరాళం

**-గోరంట్లలో వేమారెడ్డి విగ్రహం ఏర్పాటుకు రూ.20 వేలు, మారెమ్మ గుడికి రూ.10 వేల విరాళం**

గోరంట్ల, డిసెంబర్ 23 ప్రభాతవార్త



విరాళాన్ని అందజేస్తున్న పడిగి ఫ్యామిలీ

తమ కుటుంబ సంపాదనలోని కొంత ఇటు సొంత సామాజిక వర్గానికి అటు సొంత ప్రాంతంలోని ఆలయాల అభివృద్ధికి విరాళాలు అందిస్తూ మానసిక సంతృప్తితో పాటు తమలోని భక్తి భావాన్ని వారి యొక్క సామాజిక వర్గం పైన ఉన్న బాధ్యతను గుర్తు చేసుకుంటూ గుంతపల్లి గ్రామానికి చెందిన పడిగి హేమసుందర్‌రెడ్డి కుటుంబం విరాళాలు అందజేసి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం మలుపు వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న వేమారెడ్డి విగ్రహం ఖర్చులకు తమ వంతు బాధ్యతగా గుంతపల్లి గ్రామానికి చెందిన పడిగి శ్రీరామరెడ్డి కుమారులు పడిగి హేమసుందర్‌రెడ్డి వారి చిన్నాన్న పెద్దరంగారెడ్డిల చేతుల మీదుగా మండల రెడ్డి సంఘం నాయకులకు వేమారెడ్డి విగ్రహం వద్ద 20,116 రూపాయల విరాళాన్ని అందజేశారు. అలాగే బి.కొత్తపల్లి తాండలో నూతనంగా నిర్మాణ దశలోని మారెమ్మ దేవస్థానం నిర్మాణానికి ఆలయ నిర్వాహకులు అభ్యర్థన మేరకు గుంతపల్లి గ్రామానికి చెందిన పడిగి ఫ్యామిలీ శ్రీరామ్‌రెడ్డి, కుమారుడు హేమసుందర్‌రెడ్డిలు తమ వంతు బాధ్యతగా 10.116 రూపాయలను విరాళం అందజేసి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# కన్స్యూమర్ రైట్స్ వ్యాస రచనలో... కోరేవాండ్లపల్లి విద్యార్థి డిస్టిక్ సెకండ్ ప్లేస్

గోరంట్ల, డిసెంబర్ 23 ప్రభాతవార్త



సర్టిఫికెట్‌ను అందజేస్తున్న డిఈఓ

కన్స్యూమర్ రైట్స్ అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గోరంట్ల మండలంలోని కోరేవాండ్లపల్లి హైస్కూల్ లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి వందన జిల్లా స్థాయిలో రెండవ స్థానాన్ని దక్కించుకున్నట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలో జాయింట్ కలెక్టర్ భరద్వాజ్, జిల్లా విద్యాశాఖ అధికారి కిష్టప్పల చేతుల మీదుగా విద్యార్థి వందనకు నగదు ప్రోత్సాహక బహుమతితో పాటు సర్టిఫికెట్‌ను అందజేసినట్లు సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# క్యాన్సర్ పట్ల అవగాహన పెంపొందించుకోవాలి

గుత్తి, డిసెంబర్ 23 ప్రభాతవార్త



మాట్లాడుతున్న డాక్టర్ శ్వేత

నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్‌కు దూరంగా వుంటూ ఆకుకూరలు, సిరి ధాన్యాలు వినియోగించుకోవాలని ప్రముఖ డాక్టర్ శ్వేత సూచించారు. భవిష్యత్తులో క్యాన్సర్ పట్ల అవగాహన పెంపొందించుకోవాలి ఆమె పేర్కొన్నారు. స్థానిక గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలన్నారు. జీవనశైలి, ఆహారపుఅలవాట్లు, శారీరిక వ్యాయామం, తదితర అంశాల పట్ల ఆమె వారికి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్‌డాక్టర్ సుధాకర్, ఏఒ ఇంతియాజ్‌బాషా, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ హెడ్ సుమన్ గోపీనాథ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

